# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

భోగి పండుగ శుభాకాంక్షలు

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 14.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 220 ‖ వెల (Price) రూ.8.00 | భోగి

ఆదివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: తదియ ఉదయం 8-00 వరకు, తదుపరి చవితి తెల్లవారుజామున 5-00 వరకు. నక్షత్రం: ధనిష్ఠ ఉదయం 10-22 వరకు, తదుపరి శతభిషం. వర్జ్యం: సాయంత్రం 4-54 నుంచి సాయంత్రం 6-21 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-35 నుంచి సాయంత్రం 5-59 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-30 నుంచి సాయంత్రం 5-14 వరకు. అమృతకాలం: రాత్రి 1-35 నుంచి రాత్రి 3-02 వరకు. ధనుర్మాసం సమాప్తం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## సంతాన లేమికి కారు సీటు కారణం!

సీట్లో ఎక్కువ కూర్చుంటే పురుషుల వీర్య కణాల సంఖ్య తగ్గుదల › 5

## అమెరికాలో తుఫాను అలజడి

వేల విమానాల రద్దు

అంధకారంలో లక్షల కుటుంబాలు › 5

## హెచ్1బీ వీసాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు

ఆర్గనైజేషనల్ అకౌంట్స్ ద్వారా దాఖలు చేయొచ్చు › 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 73 | 102 | 180 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 124 | 205 |

Conditions Apply.

Issued in the interest of consumers


# చేప.. చేప.. ఎక్కడున్నావ్?

## ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంపై సందిగ్ధం



గత ఏడాది చేపలు, రొయ్య పిల్లల విడుదల ఇలా..

**చేపపిల్లలు**
**77 కోట్లు**
రూ.82 కోట్ల ఖర్చు
(23,276 నీటి వనరులు)

**రొయ్యపిల్లలు**
**9.5 కోట్లు**
రూ.22 కోట్ల ఖర్చు
(394 నీటి వనరులు)

**మొత్తం**
**86.5 కోట్లు**
రూ.104 కోట్ల ఖర్చు

- చేపల పథకాన్ని మ్యానిఫెస్టోలో పెట్టని కాంగ్రెస్
- నిరుడు పెండింగ్‌లో రూ.100 కోట్లకు పైగా బిల్లులు
- నిధులివ్వాలంటూ ప్రభుత్వానికి మత్స్యశాఖ విజ్ఞప్తి
- పెండింగ్ బిల్లులతో ఆఫీసుల చుట్టూ కాంట్రాక్టర్లు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే మత్స్యశాఖ
- ఏప్రిల్‌లోగా చేప పిల్లల పంపిణీ ప్రారంభించాలి
- ఆలోగా మంత్రివర్గ విస్తరణ అనుమానమే
- పథకం కొనసాగుతుందా లేదా అనే సందేహాలు

హైదరాబాద్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కేసీఆర్ సర్కారు అమలుచేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం అమలుపై సందిగ్ధం నెలకొన్నది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందా? లేదా? అన్న సందేహాలు మత్స్యకారవర్గాల్లో తలెత్తుతున్నాయి. ఈ సందేహాలకు ప్రధాన కారణం ఈ పథకంపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడమే. గొర్రెల పథకాన్ని కొనసాగిస్తామని, అందుకు సంబంధించిన హామీని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నది. కానీ, చేప పిల్లల పంపిణీ పథకం గురించి మ్యానిఫెస్టోలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ నేపథ్యంలో అసలు ఈ పథకం కొనసాగుతుందా? లేదా? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇక ఇప్పటి వరకు మత్స్యశాఖకు మంత్రి ఎవరూ లేరు. ఈ శాఖ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఈ ఏడాది చేపల పంపిణీకి సంబంధించి చర్యలు ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ అప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరిగే › IIవ పేజీలో








